# డిసెంబర్, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- ❖ మూడు సంవత్సరాలు ఆ పై వయసున్న ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 148 కేజీల యూరియా, 213 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 114 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 28 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటలు వేసినపుడు మొక్క దగ్గరగా దున్నరాదు, ఆకులను కోయరాదు, దగ్గరచేర్చి కట్టరాదు. ఇవి పాటించనిచో రాబోయే పంట దిగుబడులు తగ్గుతాయి.

- ❖ ఆయిల్ పాం మొక్క నాటిన తరువాత 3 సం||ల వరకు మగ, ఆడ పూగుత్తులను తీసివేయాలి(అబ్లేషన్). దీనితో మొక్క కాండం, వేరు బాగా ఎదిగి మొక్క ఏపుగా పెరుగుతుంది.

- ❖ ఆయిల్ పాంలో బోరాన్ లోపం ఉన్నట్లయితే లేత ఆయిల్ పాం ఆకులు కొక్కేలుగా మరియు చేప ముల్లులా ఏర్పడతాయి. దీని నివారణకు నేల మరియు పత్ర విశ్లేషణను అనుసరించి సిఫారసు మేరకు 100 గ్రాముల బోరాక్స్ ను లోపం ఉన్న ప్రతి చెట్టుకు ప్రతి సంవత్సరం వేయాలి.

- ❖ ఆయిల్ పాంలో నత్రజని మరియు పొటాష్ సమతుల్యతా లోపం వల్ల మొవ్వు ఆకులలో మధ్య ఈనెకు రెండువైపులా తెల్లని చారలు ఏర్పడతాయి. దీని నివారణకు నేల మరియు పత్ర విశ్లేషణను అనుసరించి సిఫారసు మేరకు 4 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను లోపం ఉన్న ప్రతి చెట్టుకు ప్రతి సంవత్సరం 4 దఫాలుగా వేయాలి మరియు నత్రజని ఎరువుల వాడకం కొంత కాలం మానివేయాలి.